17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం 21 ఫిబ్రవరి 2024
పేజీలు : 10

# నేడు కోస్గిలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, బహిరంగ సభ



కొడంగల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20) : కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన ఎనుముల రేవంత్‌రెడ్డి సీఎం హోదాలో మొదటి సారిగా బుధవారం కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో పర్యటించనున్నారు. నియోజకవర్గానికి మంజూరైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, మహిళా సమాఖ్య సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శనతో జిల్లా మహిళా సమాఖ్య సభ్యులతో ముఖాముఖిగా మాట్లాడనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో మంగళవారం వికారాబాద్, నారాయణపేట జిల్లాల కలెక్టర్‌లు సి.నారాయణరెడ్డి, కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్‌లు రాహుల్‌శర్మ, అశోక్ కుమార్, వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సీఎం హెలిప్యాడ్ నుంచి నేరుగా కొడంగల్ నియోజక వర్గానికి మంజూరైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

## గత ప్రభుత్వానివి...

# అన్ని ఏతులే

- మీరు ఖర్చు చేసిన నిధులెన్ని.?
- సరఫరా చేసిన నీళ్లు ఎన్ని
- హైదరాబాద్‌కు ఆనుకొని ఉన్న జిల్లాలోనే...
- ఇప్పటికీ 59 గ్రామాలకు తాగునీళ్లు లేవు
- ఇంతకు మించి ఇంకేమికావాలి మీ పనితీరుకు నిదర్శనం
- ఇంజనీరింగ్ విభాగం అధికారులపై మంత్రి ప్రశ్నల వర్షం
- సమాధానాలు చెప్పలేక నీళ్లు నమిలిన ఇంజనీర్లు.!
- రానున్న వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి నివారణకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలి
- అధికారులకు సూచించిన జిల్లా ఇంఛార్జీ మంత్రి శ్రీధర్‌బాబు
- వాడీ వేడీగా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం
- చిన్నచిన్న సమస్యల పరిష్కారానికి ఎంతకాలం ఎదిరిచూడాలంటూ సభ్యుల ఆగ్రహం
- ఓపికగా విన్న కలెక్టర్, తగిన చర్యలు తీసుకుంటామని సమాధానం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్‌బాబు, చిత్రంలో జెడ్పీ చైర్ పర్సన్ అనితారెడ్డి, కలెక్టర్ శశాంక

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20) : వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నామని సొంతడబ్బా కొట్టుకున్న గత ప్రభుత్వం 'మిషన్ భగీరథ పథకం కోసం చేసిన ఖర్చుకు... సరఫరా చేస్తున్న తాగునీటికి ఏమైనా పొంతన ఉందా అంటూ రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ప్రశ్నించారు. మహానగరమైన హైదరాబాద్‌కు ఆనుకొని ఉన్న రంగారెడ్డి జిల్లాలోనే ఇప్పటికీ 59 గ్రామాలకు తాగునీరు సరఫరా చేయక పోవడం అంటే... తెలిసిపోతుంది గత ప్రభుత్వం ఎన్ని ఏతులు చెప్పుకుందో అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరుగుతున్న పట్టణ విస్తీర్ణాన్ని, జనాభాను అంచనా వేయకుండా నీటి సరఫరాకు, పైపులైన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఎలా తయారు చేస్తారని మంత్రి సంబంధిత అధికారులను నిలదీశారు. మంత్రి అడుగుతున్న ప్రశ్నలకు సమాదానాలు చెప్పలేక ఇంజనీర్లు నీళ్లు నమిలారు. మంగళవారం నాడు జరిగిన రంగారెడ్డి జిల్లా సర్వసభ్య సమావేశం జెడ్పీ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఇంఛార్జీ మంత్రి శ్రీధర్‌బాబు సహా కలెక్టర్ శశాంక, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, జెడ్పీ సీఈఓ సీహెచ్ కృష్ణారెడ్డి, ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య సహా పలువురు జెడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లాకు చెందిన ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

**సమస్యలపై సభ్యుల ఆగ్రహం**

జెడ్పీ సమావేశంలో జరిగిన చర్చల్లో ప్రధానంగా మిషన్ భగీరథ, వైద్య, ఆరోగ్య శాఖ, విద్యాశాఖలపై చర్చ హాట్ హాట్‌గా సాగింది. ఈ విభాగాలపై చర్చ జరుగుతున్నప్పుడు... అధికార, ప్రతిపక్ష పార్టీలు అనే తేడా లేకుండా సభ్యులంతా కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అధికారులపై విరుచుకు పడ్డారు. గత ప్రభుత్వంలోని తప్పిదాలను ఒక్కొక్కరుగా ఎండగట్టారు. మున్సిపాలిటీల్లోని శివారు ప్రాంతాలకు, ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న గ్రామాలకు మంచినీటి సరఫరాలో తలెత్తుతున్న తీరుపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశా రు. సభ్యులు అడుగుతున్న మిగతా 2లో

## భూ కబ్జాలపై ప్రత్యేక దృష్టి

- ప్రభుత్వ భూములు కాపాడేందుకు స్పెషల్ యాక్షన్‌ప్లాన్
- ఇప్పటికే కబ్జా చేసిన భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటాం
- మార్పు కోరిన ప్రజలకు... పరిపాలనలో మార్పు చూపిస్తాం
ఇంఛార్జీ మంత్రి శ్రీధర్‌బాబు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20) : 'భూ కబ్జాలకు పాల్పడ్డవారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డదారుల్లో విలువైన ప్రభుత్వ భూములను కొట్టేసిన వారిని ఇప్పటికే గుర్తించాం. వారి నుంచి భూములను స్వాధీనం చేసుకుంటాం. ప్రభుత్వ భూములు... ప్రభుత్వానికే దక్కాలి. అవి ప్రజల అవసరాల కోసం ఉపయోగపడాలి. అందుకు తగ్గట్టుగా ప్రత్యేక కార్యచరణను కూడా రూపొందిస్తున్నాం. ఈ మేరకు రెవెన్యూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు కూడా జారీ చేస్తున్నాం. అంటూ... రంగారెడ్డిజిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబు స్పష్టంచేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ... 'జిల్లాలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, ఈ భూములపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని, త్వరలో భూ ఆక్రమణలకు పాల్పడిన వారి బండారం బయటపెట్టి తీరుతామని అన్నారు. 'ప్రజలు మార్పు కోరుకున్నారు. వారి కోరిక మేరకు పరిపాలనా రంగంలో వారు ఆశించిన మార్పును చూపించే తీరుతాం. ఉద్దేశపూర్వకంగా ప్రైవేటు భూములను నిషేధిత జాబితాలో చేర్చి, ప్రజలను ఇబ్బందికి గురి చేసే అధికారులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదలబోం. ధరణి ఫోర్టల్‌లో పొరపాట్ల సవరణకు ప్రభుత్వం ఇప్పటికే కేబినేట్ సబ్‌కమిటీని ఏర్పాటు చేసిందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

## పెండింగ్‌లో ఉన్న 3 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20) : పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు ఇవ్వాలని మంగళవారం నాడు తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందర ధర్నా నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ... రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేశాము. 4వ తేదీన అంగన్వాడీ జేఏసీ సిఐటియు మరియు ఏఐటియుసి రాష్ట్ర నాయకత్వంతోనాటి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ గార్లతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరిచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## కేంద్రంలో బీజేపీ...

# ముచ్చటగా మూడోసారి

- 370 స్థానాలతో రికార్డు సృష్టించబోతోంది
- రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు దిక్కు మొక్కు లేదు
- కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు రెండు పార్టీలు ఒక్కటే
- బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్



తాండూరు, మేజర్‌న్యూస్ (పిబ్రవరి 20) : కేంద్రంలో బీజేపీ పార్టీ ముచ్చటగా మూడోసారి అత్యధిక మెజార్టీతొ అధికారం లోకి రాబోతున్నట్లు బీజేపీ పార్టీ మాజీ రాష్ట అధ్యక్షులు బండి సంజయ్ పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా దాదాపు 370పైగా స్థానాల్లో గెలువబోతున్నట్లు అందులో తెలంగాణలో అన్నా 17 స్థానాల్లో బీజేపీ కైవసం చేసుకోబోతున్నట్లు అయన అన్నారు. తాండూరు పట్టణంలోనీ ఇందిరా చౌక్‌లో మంగళవారం నాడు కేంద్ర మంత్రి బిఎల్ శర్మ, ఎంపీ వెంకట రమణరెడ్డి, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తదితరులతొ కలసి బీజేపీ విజయ సంకల్పం యాత్ర బస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో బీజేపీకి మంచి ఆదరణ ఉన్నదని మిగతా 2లో

# గత ప్రభుత్వానివి... అన్నీ ఏతులే



**మొదటిపేజీ తరువాయి...** ప్రశ్నలకు తోడైన మంత్రి శ్రీధర్‌బాబు అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. దీనికి వివరణ ఇచ్చే క్రమంలో అధికారులు కొంత తడబాటుకు గురవుతూనే లెక్కలు చెప్పే ప్రయత్నం చేశారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా ఇప్పటి వరకు జిల్లాలో రూ.468 కోట్లు ఖర్చు చేసి, 1068 ప్రాంతాల్లో 871 ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించడంతో పాటు 3192.57 కిలోమీటర్ల మేర పైపులైన్లు వేసి, 2,91,401 ఇళ్లకు నల్లా కనెక?షన్లు జారీ చేసి, ఒక్కో వ్యక్తికి రోజుకు సగటున 100 లీటర్ల చొప్పున మంచినీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వేసవిలో వచ్చే నీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రూ.4.50 కోట్ల అంచనాతో సమ్మర్ యాక్షన్ ప్లాన్ కూడా రూపొందించినట్లు గ్రామీణ మంచినీటి సరఫరా ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. ఆంజనేయులు వివరిస్తుండగా, మంత్రి శ్రీధర్‌బాబు సహా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిలు జోక్యం చేసుకుని, వేసవిలో నీటిఎద్దడి నివారణకు ఏ విధమైన యాక్షన్ ప్లాన్ రూపొందించారో వివరించాలని కోరారు. ఇందుకు ఆయన రూ.4.50 కోట్లతో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని వివరించగా... మిషన్‌భగీరథ పథకంలో భాగంగా ఇప్పటికే భారీగా ఖర్చు చేశారని, అయినా ఆశించిన స్థాయిలో నీరు సరఫరా కాక పోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

***59 గ్రామాలకు తాగునీరే లేవు***

జిల్లాలో ఇప్పటికీ... తాగునీటి సరఫరా అందని గ్రామాలేమైనా ఉన్నాయా? అని మంత్రి ప్రశ్నించగా, 59 వరకు ఉన్నట్లు అధికారులు జవాబిచ్చారు. దీంతో మంత్రి శ్రీధర్‌బాబు సహా ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, శంకరయ్యలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పథకం కింద చేసిన ఖర్చుకి... ప్రస్తుత సరఫరాకు పొంతన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసినా నీటి సమస్యలు మళ్లీ ఎలా ఉత్పన్నం అవుతాయి? అంటూ ఇంజనీర్లపై నేతలు ప్రశ్నల వర్షం కురిపించడంతో సమాధానం చెప్పలేక ఎస్.ఈ సహా వెంట వచ్చిన ఇతర అధికారులు నీళ్లు నములాల్సి వచ్చింది.

***కొత్తూరుకు తాగునీళ్లే రావు : శంకరయ్య, ఎమ్మెల్యే, షాద్‌నగర్***

తన నియోజకవర్గంలో భాగమైన కొత్తూరు మున్సిపాలిటీకి ఇప్పటి వరకు మిషన్‌భగీరథ తాగునీళ్లు రావడం లేదు. షాదనగర్‌లోనూ నీటి ఎద్దటి తీవ్రంగా ఉంది. మిషన్ భగీరథకు ముందు భూగర్భ జలాలు వాడేవారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కొత్తగా బోర్లుకు అనుమతివ్వడం లేదు. పాత బోర్లను పునరుద్ధరించేందుకు నిధులివ్వడం లేదు. ఇందుకోసం నిధులు కేటాయించాలి. అవసరమైన చోట కొత్తగా బోర్లు వేసేందుకు అనుమతి ఇవ్వాలని ఎమ్మెల్యే శంకరయ్య కోరారు.



***ధరణిలో తప్పిదాలతో బాధితురాలు ఉరేసుకున్నా – తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్.***

ధరణిలో చోటు చేసుకున్న తప్పిదాల కారణంగా అన్యంపున్యం తెలియని అమాయక జనం తమ విలువైన ప్రాణాలు తీసుకుంటున్నారని తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. తన మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి రెవెన్యూ పరిధిని ఓ రైతుకు చెందిన పట్టాభూమిని అధికారులు సీలింగ్ భూమిగా మార్చేశారు. ఆ పక్కనే ఉన్న సీలింగ్ భూమిని పట్టా భూమిగా మార్చి అక్రమార్కులకు అండగా నిలిచారు. జరిగిన పొరపాటును సరిదిద్దాల్సిందిగా పలు మార్లు అధికారులకు మొరపెట్టుకున్న బాధితులు చేసేదిలేక బలవన్మరణానికి పాల్పడ్డాడు. అంతేకాదు పలువురు అధికారులు ప్రైవేటు భూములను ఉద్దేశపూర్వకంగానే పార్ట్–బిలో చేర్చి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని వెంకటేశ్ ఆరోపించారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేసిన ఆయన ప్రభుత్వ భూములను కాపాడేందుకు అధికారులు చొరవచూపాలన్నారు.

***మైనింగ్‌తో విద్యార్థినుల అవస్థలు : కొప్పు సుకన్య, ఎంపీపీ యాచారం***



యాచారం మండల పరిధిలోని మెండిగౌరెల్లిలో క్రషర్ల కు, మైనింగ్ తవ్వకాలకు అధికారులు అనుమతులు ఇచ్చారు. అయితే వీటిద్వారా వచ్చే దుమ్మూధూళితో పక్కనే ఉన్న కేజీవీబీ హాస్టల్‌లో ఉన్న బాలికలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. క్రషర్‌మిషన్ల వల్ల ఆ ప్రాంత మంతా కాలుష్యమయమవుతుంది. మైనింగ్‌ను స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా... అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. తక్షణమే వాటి అనుమతులు రద్దు చేయాలి. మొండిగా వ్యవహరిస్తున్న నిర్వాహకులపై కేసులు నమోదు చేయిం చాలని ఎంపీపీ సుకన్య సభ దృష్టికి తీసుకువచ్చారు.



***భూదాన్ భూములు కాపాడాలి : కందుకూరు ఎంపీపీ జ్యోతి.***

అక్రమార్కుల కబ్జాలకు ప్రభుత్వానికి చెందిన ఎలాంటి భూమి కూడా ఆగడం లేదని కందుకూరు ఎంపీపీ జ్యోతి సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలోనే మండల పరిధిలోని తిమ్మాపూర్ సర్వే నంబర్ 147లోని భూదాన్ భూములు ఆక్రమణకు గురయ్యాయి. పక్కనే ఉన్న పట్టాదారులు ఈ భూదాన్ భూములను కూడా తమ భూముల్లో కలిపేసుకుని ఫాంలాండ్స్ పేరుతో ప్లాట్లు చేసి గుంటల్లో అమ్ముతున్నారు. ప్రభుత్వ భూముల్లోలే అవుట్లకు అనుమతి ఇస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు భూదాన్ భూములను కాపాడాలని జ్యోతి డిమాండ్ చేశారు.

***మా భూములకు విముక్తి కల్పించండి : కడ్తాల్ జెడ్పీటీసీ దశరథ్‌నాయక్.***



కాయకష్టం చేసుకొని బతికే గిరిజనులు అధికంగా ఉన్న కడ్తాల్ మండలంలోని అనేక ఎకరాల భూములను ఫార్మాసిటీ భూ సేకరణ పేరుతో ప్రభుత్వం తీసుకుంది. ఈ క్రమంలోనే కడ్తాల్, కందుకూరు మండలాల పరిధిలోని పలు గ్రామాలోని భూములను నిషేధిత జాబితాలో చేర్చారు. కానీ వాటిని ఇప్పటికీ ఫార్మాసిటీకి తీసుకోలేదు. ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదు. అటు ప్రభుత్వం తీసుకోకుండా... ఇటు మా భూములు మాకు వదిలేయకుండా నిషేదిత జాబితాలో పెట్టడంతో అత్యవసర అవసరానికి రైతులు అమ్ముకోలేక పోతున్నారని కడ్తాల్ జెడ్పీటీసీ దశరథ నాయక్ అన్నారు. వెంటనే ఆ భూములపై ఉన్న నిషేధాన్ని తొలగించాలని, బ్లాక్ చేసిన సర్వే నంబర్లను తిరిగి ఓపెన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాక కడ్తాల్ కేజీబీవీ హాస్టల్ పక్కా భవనం లేకపోవడంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జెడ్పీటీసీ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. 280 మంది విద్యార్థునులున్న పాఠశాలలో నాలుగే గదులు ఉన్నాయని, సరిపడు బాత్‌రూమ్‌లు కూడా లేవని దశరథ ఆవేదన వ్యక్తం చేశారు.

## కేంద్రంలో బీజేపీ... ముచ్చటగా మూడోసారి

**మొదటిపేజీ తరువాయి...** ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలకు దిక్కు మొక్కు లేదు అని ఆయన అన్నారు. చేత కాని హామీలను ఇచ్చి ఇప్పుడు నెరవేర్చడం లో పూర్తిగా విఫలం అయ్యారు అని అన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలంటే ఇదు లక్షల కోట్ల రూపాయలు కావాలి అని బడ్జెట్ లో మాత్రం యాభై మూడు వేల కోట్లు మాత్రమే కేటాయింపులు చేశారు అని బండి సంజయ్ పేర్కొన్నారు. ప్రజలను నట్టెట్టా మోసం చేయడం ఏమిటీ అని ఆయన అన్నారు. రైతు బంధు నిధులు మంజూరు కాక రైతులు లబో దిబో అని అంటున్నారు అని ఆయన అన్నారు.

ఎంపీ ఎన్నికల్లో ఒంటరిగానే బీజేపీ పార్టీ పోటీ చేస్తుంది అని ఎవరితో పొత్తులు ఉండవి అని ఆయన చెప్పారు. బిఅర్ ఎస్ పార్టీ నీ రాష్ట ప్రజలు చీ కొట్టారు అని వారితో మాకు ఏమీ పని అని అన్నారు కాంగ్రెస్ బి అర్ ఎస్ పార్టీలు ఒక్కటే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయకున్నా బి అర్ ఎస్ పార్టీ ప్రశ్నించడం లేదు అని అన్నారు. ఈ రెండు పార్టీలను ప్రజలు చీ కొడుతున్నారు అని ఆయన అన్నారు. పేద ప్రజల కోసం ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో రకాల పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నరని అన్నారు. ప్రజల అసిసులతో రామ మందిరాన్ని నిర్మించారని అన్నారు. దేశంలో పేద రీకన్ని తగ్గించడం కోసం ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో చర్యలూ చేపట్టారని ఆయన అన్నారు. బీజేపీ పార్టీ చేపట్టిన ఈ విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ కార్య క్రమం లో బీజేపీ నేతలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాణి రుద్రమ దేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్‌తొ పాటు పలువురు బీజేపీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఢిల్లీ కోటపై... కాంగ్రెస్ జెండా ఎగరాలి

- అందుకు చేవెళ్ల ఎంపీ సీటు విజయమే స్ఫూర్తిదాయకం కావాలి
- గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనం కావాలి
- చేవెళ్ల ఒక్కటే కాదు... తెలంగాణలోని అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలి
- కార్యకర్తల సమావేశంలో రంగారెడ్డి ఇంచార్జీ మంత్రి శ్రీధర్ బాబు





రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20) : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఏవిధంగానైతే బీఆర్ఎస్, బీజేపీలను ఖంగు తినిపించాయో... అదే తరహాలో త్వరలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగాలని రంగారెడ్డి ఇంచార్జీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. అహంకారంతో విర్రవీగిన బీఆర్ఎస్ నియంత పాలనను ఏ విధంగానయితే నేలకూల్చామో అంతకు రెట్టింపు ఉత్సాహంతో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పనిచేయాలని ఆయన అన్నారు. డీసీసీ చీఫ్ చల్లా నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నాడు మొయినాబాద్ మండల పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్ నిర్వహించిన చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ... నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలంతా కలిసి అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే పనిచేశారో అదే తరహాలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా... పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలోని అన్ని సీట్లను గెలిపించేందుకు చేవెళ్ల విజయమే సూర్తిదాయకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త రానున్న 100 రోజులు కష్టపడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే అమలు చేసిన మహిళలకు ఉచిత బస్, రాజీవ్ ఆరోగ్య శ్రీలతో పాటు వచ్చే నెల నుండి ప్రభుత్వం ప్రవేశపెట్టను రూ. 500 కే గ్యాస్, ఫ్రీ కరెంట్ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. అక్కడ నరేంద్ర మోడీ ఇక్కడ కేసీఆర్ చేస్తున్న మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. ఎలాగైనా ఈసారి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని, అది ఆపడం ఎవరితరం కాదని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు కార్యకర్తలను ఉద్దేశించి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి, వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సునీతా మహేందర్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి పామెన భీం భరత్ తదితరులు ప్రసంగించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా కష్టపడాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ,తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, షాబాద్ దర్శన్, టీపీసీసీ కార్యదర్శి ఎలుగింటి మధుసూదన్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్, వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, వెంకటయ్య, జనార్దన్ రెడ్డి, చంద్రశేఖర్, తమ్మిలి మాణయ్య, శ్రీరామ్ నగర్ ఎంపిటిసి రామ్ రెడ్డి, అమ్దాపూర్ ఎంపిటిసి రవీందర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు నియోజకవర్గల నుంచి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చారు.

# ధనిక తెలంగాణను అప్పుల పాలు చేసిన మూర్ఖుడు కేసీఆర్

## పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో సత్తా చాటుతాం : బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన మూర్ఖుడు కెసిఆర్ అని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ అన్నారు. విజయ సంకల్ప యాత్ర లో భాగంగా మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో మా ప్రభుత్వం వస్తే ఇపాటికి కెసిఆర్, కేటీఆర్ లను జైల్లో వేసేవాళ్ళమన్నారు. కెసిఆర్ ఫాం హౌస్ ను బుల్డోజర్లతో కూల్చి పేద ప్రజలకు పంపిణీ చేసేవారమన్నారు. బిఆర్ఎస్ పార్టీతో బిజెపి ఎట్టి పరిస్థితుల పొత్తు పెట్టుకోదని స్పష్టం వేశారు. తెలంగాణ రాష్ట్రంలో గెలిచే ఎంపీ స్థానాలలో చేవెళ్ల మొదటి స్థానంలో ఉంటుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాట చేసింది తమ పార్టీయేనని ఆయన స్పష్టం చేశారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ కమలం గుర్తుకు ఓటు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాణి రుద్రమదేవి, ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు సదా నంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కో ఆప్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా



యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో సొంతగూటికి చేరిన కో ఆప్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిక తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ద్వారానే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ... అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం జాతీయ పార్టీ తెలంగాణ కాంగ్రెస్ యువ నేత సీఎం రేవంత్ రెడ్డి అయిన కాంగ్రెస్ తోనే సాధ్యమని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యాలాల నర్సిరెడ్డి,యాలాల సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## చేవెళ్ల పార్లమెంట్ ముఖ్య నాయకుల సమావేశం





దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా మంగళవారం నాడు మెయినబాద్ మండల పరిధిలో ఓ ప్రైవేట్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వికారాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి, ఆర్‌బిఓఎల్, సిఇఓ శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌బిఓఎల్ సిఈఓ బి. శ్రీనివాస్ రెడ్డి, కుల్కచర్ల సొసైటీ చైర్మన్ మొగులయ్య, దోమ ఎంపీపీ, అనసూయ, కుల్కచర్ల ఎంపీపీసత్య అనసూయ, తో పాటు చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో గల నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## కమిషనర్ త్రిలేశ్వర్ రావుని సన్మానించిన బిఆర్ఎస్ నేతలు



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): పీర్జాదిగూడ నగర పాలక సంస్థ నూతన కమిషనర్ త్రిలేశ్వర్ రావు ను మంగళవారం బిఆర్ఎస్ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి,బి ఆర్ ఎస్ నాయకులు మల్లం వెంకటేష్ గౌడ్, సామ పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): దోమ మండలపరిధిలో ని మోత్కూర్ గ్రామంలో సి సి రోడ్ పనులను కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు శ్రీ రాజేశ్వరమ్మ, విద్యాధికారి హరిచందర్ ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్స్ వారాల భాస్కర్, మేడిశెట్టి మల్లేశం, ఆనంద్, లింగయ్య, సర్దార్, చెన్నయ్య, రవికుమార్, ఖదీర్, రాఘవేందర్, చంద్రకాంత్,శంకర్, కైసర్,షబ్బీర్, శ్రీనివాస్, రాములు, దోమ నర్సింలు, మొగులయ్య, ఇశ్వయ్య,సండి వెంకటయ్య, నరేష్, మల్లేశం,చాకలి నర్సింలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మద్గుల్ చిట్టెంపల్లి బ్రిడ్జి సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ నుండి పరిగివైపు వెళ్లే ప్రధాన రహదారిపై రాత్రి 8:30 గంటల సమయంలో గుర్తుతెలియని వాహనంతో మద్గుల్ చిట్టెంపల్లి గ్రామానికి చెందిన దాసు (35) ఏళ్ల వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడు దాసు జిల్లా కేంద్రంలోని మహావీర్ హాస్పిటల్లో వంట మనిషిగా పనిచేసేవాడు. డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృత్యువాత పడ్డాడు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసు విచారణలో తేలనున్నాయి.

## తాండూరు కల్లు సొసైటీ సంఘంలో

# పొలిటికల్ వార్

### - పాత అధ్యక్షుడిని తొలగించి, కొత్త అధ్యక్షుడు ఎన్నిక

### -తాండూరులో రచ్చరచ్చగా సాగుతున్న చర్చ

తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): తాండూరు పట్టణంలోని గీత పారిశ్రామిక సహకార సంఘం(కల్లు డిపో)లో రాజకీయాల రచ్చ తీవ్రంగా సాగింది. పట్టణంలోని పాత తాండూరు వెళ్లే మార్గంలో ఉన్న కల్లు డిపోలో మంగళవారం నాడు ఎన్నిక హై డ్రామా జోరుహోరుగా సాగింది. వికారాబాద్‌కు చెందిన జిల్లా కో-ఆపరటివ్ సంగం ఎన్నికల అధికారులు డిపో కు చేరుకొని ఎన్నికలు నిర్వహించారు. చేతులు ఎత్తే విధానంతో ఈ ఎన్నిక నిర్వహించారు. సొసైటీ లో మొత్తం 17 మంది సభ్యులు ఉంటారు. ఇందులోనే అధ్యక్షునిగా ఉన్న హరిహర గౌడ్ ను తొలగించి కొత్తగా మేఘనాథ్ గౌడ్ ను ఎన్నుకున్నారని హరిహర గౌడ్ వర్గం కు చెందిన వారు 8 మంది ఉండగా, మేఘనాథ్ గౌడ్ వర్గంకు చెందిన వారు 9 మంది ఉండడంతో మేఘనాథ్ గౌడ్ ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. మొత్తం మీద ఈ ఎన్నిక రాజకీయ కోణంలో రచ్చ రచ్చ గా సాగింది. ఈ సొసైటీ అధ్యక్షునిగా ఉన్న హరిహర గౌడ్ ను తొలగించడానికి ఎన్నో రోజుల నుంచి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే హరిహర గౌడ్‌ను టార్గెట్ గా పెట్టి తొలగించారు. తాండూరు మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వనాథం గౌడ్‌కు అనుచరునిగా హరిహర గౌడ్ ఉంటారు. విశ్వనాథం గౌడ్‌ను రాజకీయంగా టార్గెట్ చేసి హరిగౌడ్‌ను తొలగించినట్లు చెప్పవచ్చు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రవిగౌడ్ అన్న కుమారుడైన సంగెమ్‌కలాన్ గ్రామ మాజీ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్ ను ఎన్నుకున్నారు. ఇదిలావుండగా అధికారులు సరైన సమాచారం ఇవ్వకుండా హడావిడిగా ఈ ఎన్నిక జరిపారని, నాపై కుట్ర పన్ని హరిహర గౌడ్ ను తొలగించినట్లు విశ్వనాథం గౌడ్ వర్గానికి చెందిన కొందరు నేతలు చెప్పుకుంటున్నారు.

## నూతన వాహనాన్ని అందజేసిన ఎమ్మెల్యే డా. టి. రాంమోహన్ రెడ్డి



దోమ,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): దోమ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రాజేష్ నూతన వాహనాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి రాజేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, దోమ మండల యూత్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ యాదయ్య గౌడ్, రమేష్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామినీ దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో శ్రీ స్వామి వారి దర్శనార్థము మంగళవారం సా. 4.00 గం.లకు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.జి. ప్రియదర్శిని విచ్చేసినారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాస శర్మ, చైర్మన్ శ్రీ నల్ల రఘుమా రెడ్డి పూర్ణ కుంభంతో స్వాగతం పలికి శ్రీ స్వామి వారి ప్రత్యేక పూజల అనంతరము వారికి స్వామి వారి శేష వస్త్రములు, ప్రసాదములు, వేద పండితులచే ఆశీర్వచనం అందించడం జరిగింది.

# గోవిందాయపల్లి తాండలో దొంగల స్వైర విహారం

- సభావత్ రమేష్ ఇంట్లో3తులాల బంగారు పుస్తెలతాడు, 40తులాల వెండి గొలుసుల అపహరణ
- మరో నలుగురి ఇండ్ల తాళాలు పగులగొట్టి విలువైన ఆభరణలు తస్కరించిన దుండగులు
- సంఘటనా స్థలంలో వివరాలు సేకరించిన ఫ్రింగర్‌ప్రింట్, క్లూస్ టీం : కడ్తాల్ సి.ఐ శివప్రసాద్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): కడ్తాల్ మండలం గోవిందాయపల్లి తాండ, గ్రామంలో ఈనెల 19న అర్థరాత్రి గుర్తుతెలియని దొంగలు ప్రవేశించి ఇండ్ల తాళాలు పగులగొట్టి ఐదుగురి నివాసాల్లో దొంగతనానికి పాల్పడ్డట్లు కడ్తాల్ సి.ఐ శివప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు గోవిందాయపల్లి తాండకు చెందిన సభావట్ రమేష్ ఇంట్లో ఈనెల 19న రాత్రి గుర్తుతెలియని దొంగలు ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించిన అనంతరం బిరువాను ధ్వంసం చేసి అందులోని 3తులాల బంగారు పుస్తెలతాడుతో పాటు 40తులాల వెండి గొలుసులను తస్కరించినట్లు తెలిపారు. అదే విధంగా ఇదే తాండాకు చెందిన నేనావత్ దేవేందర్, సభావట్ లాలు, కిషన్, కేతావత్ బిక్కు ఇండ్లలో కూడ గుర్తుతెలియని దుండగులు ప్రవేశించి విలువైన ఆభరణాలు ఎత్తుకెళ్ళినట్లు తెలిసిందని సి.ఐ తెలిపారు. ఈ మేరకు బుధవారం సభావట్ రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు, సంఘటనా స్థలానికి ఫింగర్‌ప్రింట్, క్లూస్ టీమ్ బృందాలు చేరుకొని వివరాలు సేకరించడం జరిగిందని, దొంగతనానికి పాల్పడ్డవారిని తొందరలోనే పట్టుకోవడం జరుగుతుందని సి.ఐ శివప్రసాద్ తెలిపారు.

# షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దాం

### జిల్లా పరిషత్ సమావేశంలో నందిగామ, ఎంపిపి, కేశంపేట జడ్పిటిసిలతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): షాద్‌నగర్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి రాజకీయాలతో నిమిత్తం లేకుండా కలిసికట్టుగా కృషిచేద్ధామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రజాప్రతినిధులంతా అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఆయన కోరారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన రంగారెడ్డి జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశంలో కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, నందిగామ మండల పరిషత్ అధ్యక్షురాలు ప్రియాంకశివశంకర్‌గౌడ్‌లతో ఎమ్మెల్యే వీర్లపల్లి మాటామంతి నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా మండలాలతో పాటు షాద్‌నగర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చించి పలు సూచనలు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ అభివృద్ధి - సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు కళ్ళు అని, ప్రజలకిచ్చిన ప్రతిహామిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండ అమలుచేస్తుందన్నారు. ప్రజల విశ్వాసం కోల్పోయిన విపక్షాలు తెలంగాణ ప్రభుత్వంపై చేస్తున్న అర్థంలేని



ఆరోపణలను ప్రజలెవరు విశ్వసించేస్థితిలో లేరని వీర్లపల్లి పేర్కొన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన సిరిపురం యాదయ్యకు ఘన నివాళులర్పించిన టియుఎఫ్ నాయకులు



తుర్కయంజాలు,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20):ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా, తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరుడు సిరిపురం యాదయ్యకు మంగళవారం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తా లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో యాదయ్య 12వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.యాదయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోహెడలో ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టియుఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి, సీనియర్ నాయకులు కందాల బల్దేవ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్రం కోసం అనేకమంది ప్రాణత్యాగం చేశారని, ఎంతోమంది బలిదానాల తర్వాత ప్రత్యేక రాష్ట్రం కల సాకరం అయిందన్నారు.అమరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు న్యాయం చేస్తామన్న ప్రభుత్వాల హామీలు అమలుకు నోచుకోకపోవడం దురదృష్టకరమని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ హయాంలో అనుకున్న స్థాయిలో న్యాయం జరగలేదని, ఎన్నో హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటను నిలబెట్టుకోవాలని సూచించారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. అలాగే రాష్ట్రం కోసం ఆత్మత్యాగం చేసిన ప్రదేశంలోనే సిరిపురం యాదయ్య విగ్రహాన్ని నెలకొల్పాలన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృాఎష్టికి తీసుకెళ్లాలని ప్రజాప్రతినిధులను కోరారు. యాదయ్య చేసిన త్యాగం తెలంగాణ ఉద్యమ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ కాకుమాను సునీల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాటిచెట్టు అశోక్ గౌడ్, టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్, రాష్ట్ర కన్వీనర్ గుర్జాని వెంకటేష్ గౌడ్, పల్లె నర్సింహ గౌడ్, రాష్ట్ర నాయకులు, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్గని శ్యామల, తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షులు నక్క జంగయ్య గౌడ్, టీఎన్ దాసు గౌడ్, తుమ్మలపల్లి వెంకటరెడ్డి, కావలి మల్లేష్, కారింగుల నరేందర్ గౌడ్, పల్లె నర్సింహ గౌడ్, సీనియర్ ఉద్యమకారులు అత్తాపురం లావణ్య, ఇంజమూరి రవీందర్, తన్నీరు కళావూర్ణ, ఆదోని లక్ష్మి, గుండె రవీందర్, గుండె జంగయ్య, జీనుకుంట్ల వెంకట రాములు, నీలకంటి శోభ, రాయబండి వాణి, మార్గవు అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## పసుమాములలో ఘనంగా శ్రీ సీతారామ చంద్రస్వామి వార్షికోత్సవం



అబ్దుల్లాపూర్ మెట్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20); పెద్దాంబర్ పెట్ మున్సిపాలిటీ పరిధి పసుమాముల గ్రామంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి 13 వ వార్షికోత్సవాన్నీ మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ బాట సింగారం ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సీతారాముల వారికి ప్రత్యేక అభిషేకం పూజా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు సీతారామచంద్ర మూర్తులను దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొత్తపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... శీతల వ్యవస్థలో ఉన్న ఆలయాన్ని ఫిబ్రవరి 2011లో పునరూర్ధించడం జరిగిందన్నారు. అప్పటి నుండి గత 13 సంవత్సరాలుగా ఆలయాల్లో వార్షికోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. దశలవారీగా ఆలయంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి రంగారెడ్డి దాతల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి కౌన్సిలర్లు పనుల రాజేందర్, మోతే మన్నెమ్మ, మాజీ సర్పంచ్ చర్లపల్లి శంకరయ్య, నాయకులు రామలింగం కొండల్ యాదయ్య రాజేశ్వర్ రెడ్డి రాజు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగిలో కారు భీభత్సం

### - ఘటనలో ఒక రు మృతి, నలుగురికి గాయాలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20) : ఔటర్‌రింగు రోడ్డుపై కారు భీభత్సం సృష్టించిన సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఔటర్ రింగు రోడ్డుపై నుంచి వేగంగా వచ్చిన కారు అటవీ ప్రాంతంలోకి దూసుకెళ్లింది. కారులో ప్రయాణిస్తున్న ఐదుగురిలో ఒకరు సంఘటన స్థలంలోనే మృతి చెందారు. నలుగురు తీవ్రంగా గాయపడ్డట్లు పోలీసులు తెలిపారు. ఐదుగురితో వెళ్తున్న కారు గచ్చిబౌలీ నుంచి శంషాబాద్‌కు వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న నార్సింగి పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు. కారులో ప్రయాణిస్తున్న వారంతా యువకులేనని గుర్తించారు. ఈ మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు పూర్తిగా తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

## నిర్మాణంలో ఉన్న భవనం రెండో అంతస్తు నుండి కిందపడి వలస కూలి మృతి



మొయినాబాద్ మేజర్ న్యూస్... నిర్మాణంలో ఉన్న భవనం రెండవ అంతస్తు నుండి కింద పడి ఓ వలస కూలి మృాఎతి చెందిన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది మొయినాబాద్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కనకమామిడి రెవెన్యూ లో నగరానికి చెందిన ఓ బడా వ్యాపారి నిర్మిస్తున్న రిసార్ట్స్ నిర్మాణ పనులను హరీష్ అనే వ్యక్తి కాంట్రాక్టుకు తీసుకున్నాడు హరీష్ చతిస్గడ్ రాష్ట్రానికి చెందిన ఆగేష్ పటేల్(20)ను ఇతనితోపాటు మరో వంద మందికి పైగా కూలీలను నెల రోజుల క్రితం మొయినాబాద్ లోని కనకమామిడి రెవెన్యూ పరిధిలో గల రిసార్ట్స్ లోకి తీసుకొచ్చి నిర్మాణ పనులు చేయిస్తున్నాడు కాగా మంగళవారం ఆగేష్ కుమార్ నిర్మాణంలో ఉన్న భవనం రెండవ అంతస్తులు ట్రాలీలో కంకర తీసుకొని వెళ్తుండగా ప్రమాదవశాత్తు కింద పడ్డాడు ట్రాలీ అతనిపై పడడంతో తీవ్ర గాయాలయ్యాయి అక్కడున్నవారు వెంటనే స్థానిక భాస్కర ఆసుపత్రికి తరలించారు వైద్యులు పరిశీలించి అప్పటికే మృాఎతి చెందినట్లు తెలిపారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్స్పెక్టర్ తెలిపారు

# వికారాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏకగ్రీవ ఎన్నిక

## జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా గోపాల్ రెడ్డి, గంటి సురేష్ కుమార్‌లు ఎన్నిక



వికారాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా నూతన కమిటీ అధ్యక్షులుగా గోపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శిగా గంటి సురేష్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఎం. వెంకటేష్, అనంతయ్య, అబ్బులప్ప లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ ఎన్నికల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాషా పద్మ మాట్లాడుతూ, స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర గ్యారంటీ చేసే చట్టం చేయాలన్నారు. పేద, మధ్యతరగతి రైతులందరికి కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను మంత్రివర్గం నుండి తొలగించి ఆయనపై చర్యలు తీసుకోవాలన్నారు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలన్నారు. ఉపాధిహామీని విస్తరించి పని రోజులను 200కు పెంచాలన్నారు. రోజుకు రూ.800 లు కనీస వేతనం ఇవ్వాలన్నారు. రైల్వే, రక్షణ, విద్యుత్ సహా ప్రభుత్వ రంగ సంస్థలను, పబ్లిక్ సర్వీసులను ప్రైవేటీకరణ చేయారదన్నారు. పెట్రోల్, డీజిల్, కిరోసిన్, వంట గ్యాస్లపై కేంద్ర ఎక్సైజ్ సుంకం తగ్గించాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# సీ.ఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌కు మైనార్టీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానం

## జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.డి.ఖాసిం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా నుంచిసీ.ఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ కోసం, ఆన్లైన్ అడ్మిషన్లకు సంబంధించి, విదేశీ విశ్వవిద్యాలయాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, డాక్టోరల్ కోర్సులను అభ్యసించడానికి స్కాలర్షిప్, ఆర్థిక సహాయం మంజూరు కు అర్హత కలిగిన మైనారిటీ విద్యార్థుల నుండి ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మహమ్మద్ ఖాసిం తెలిపారు. ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, విశ్వవిద్యాలయాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, డాక్టోరల్ కోర్సులలో ఫస్ట్ ఆగస్టు 2023 నుంచి 31 డిసెంబర్ వరకు ప్రవేశం పొంది, అన్ని అర్హత ప్రమాణాలను పూర్తి చేసిన విద్యార్థులు లిలిలి.భ్బిజూజీనిణజీనిజీ ఛఇజీబబ.ఇణణ.ణనీల.తిని వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన వెల్లడించారు. ఈ నెల 20 నుంచి ఈ పాస్ పోర్టల్ తెరుస్తారాన్నారు. ఆన్లైన్ దరఖాస్తులను వచ్చే నెల 20 వరకు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తుల హార్డ్ కాపీలు, ఇతర పత్రాలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో ఏప్రిల్ 15 లోగా సబ్మిట్ చేయాలని ఖాసిం సూచించారు. స్కీమ్ వివరాలు, అర్హత ప్రమాణాలు, దరఖాస్తు చేయాల్సిన దేశాలు, అర్హతలు, ఎంపిక కోసం తప్పనిసరి అవసరాలు, విధానం ఈ పాస్ వెబ్సైట్లో చూసుకోవచ్చున్నారు. మరిన్ని వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో గానీ, 9985145442, 9492037940 లకు సంప్రదించవచ్చన్నారు.



# ఉద్యోగాలపై అవగాహన అవసరం

## ప్రొఫెసర్ జి.పద్మజ



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 20): ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్వేగాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సైకాలజీ డిపార్ట్‌మెంట్ హెచ్ఓడి ప్రొఫెసర్ జి.పద్మజ తెలిపారు. ఘట్‌కేసర్ మండలంలోని వెంకటాపూర్‌లో గల అనురాగ్ యూనివర్సిటీలో అనురాగ్ యూనివర్సిటీ–సైకాలజిస్టుల సంఘం ఏపీఏ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో యూత్ వెల్నెస్‌పై కార్యశాల నిర్వహించారు. ముఖ్యవక్తగా హాజరైన ప్రొఫెసర్ పద్మజ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు ఉద్వేగాలను ఎలా అర్థం చేసుకోవాలి, ఎలా అదుపులో ఉంచుకోవాలనే విషయాలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనురాగ్ యూనివర్సిటీ, ఏపీఏ ఇండియా ఇలాంటి కార్యక్రమంఆలను నిర్వహించడం అభినందించదగ్గ విషయమని ప్రశంసించారు. సైకాలజిస్ట్ డాక్టర్ సి.వీరేందర్ మాట్లాడుతూ యుక్త వయసు వారిలో ప్రవర్తన సమస్యలు పెరుగుతున్నాయని వివరించారు. విద్యాసంస్థలలో మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సులు వస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైకాలాజిస్ట్‌లు విశేష్, డాక్టర్ మహిపతి శ్రీనివాసరావు, కృష్ణభరత్, డాక్టర్ జి.రాజేశ్వరరావు, మోహన్‌దేశ్ పాండే, జాతీయ కార్యదర్శి రవి భార్గవ్, రేణుక లింగాల, వీరభద్రరావు, ఏయూ స్కూల్ ఆఫ్ మేనేజ్ మెంట్ హెడ్ డాక్టర్ వి.విష్ణువందన, ఏపీఏ ఇండియా కమిటీ ఉపాధ్యక్షులు ధనశ్రీనాయుడు, శివరాం ప్రసాద్, కార్యదర్శి షర్మిల తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే పెరిగాము అనే పాట తీరులో 2004–2005 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం బోడుప్పల్ జిల్లా పరిషత్ పాఠశాల లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. కొందరు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తుంటే, మరికొందరు సొంతంగా వ్యాపారాలు చేస్తున్నారు. ఇంకొందరు స్వశక్తితో కష్టపడుతూ... కుటుంబాలను పోషించుకుంటున్నారు.ఇదే తరుణంలో వీరంతా 20 ఏండ్ల తర్వాత ఆదివారం కొందరు విద్యార్థులు అందరు ఒక్కచోటుకు చేరారు. ఈ అపురూప ఘట్టానికి మేడ్చల్ జిల్లా బోడుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా మారింది. చిన్నపిల్లల్లా మారి సందడిగా ఆడిపాడి గంతులేషి చిన్ననాటి స్మృతులను నెమరు వేసుకొని అందరు సంతోషంగా గడిపారు.ఈ సంధర్భంగా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహూకరించారు.

# అక్షయపాత్ర ఫౌండేషన్‌ను సందర్శించిన ఏయూ విద్యార్థులు



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి, 20): మండలంలోని అనురాగ్ యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలోని 65 మంది మొదటి సంవత్సరం విద్యా ర్థులు అక్షయపాత్రను సంద ర్శించారు. కంది అక్షయపాత్ర ఫౌండేషన్‌ను సందర్శించిన విద్యార్థులు అందులో జరిగే ఫుడ్ ప్రాసెసింగ్ విధానమును పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి అధికారులు విద్యార్థుల ప్రశ్నలకు సమాధాన మిచ్చారు. విద్యార్థుల వెంట విభాగాధిపతి డా.వి.విష్ణువర్ధన్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్ పి.కల్పన, పి.శరత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# అప్పాయిపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి (ఎరన్‌పల్లి) గ్రామంలో మంగళవారం సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సి.బాల్‌రాజ్ తదితరులు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలకు మహర్దశ వచ్చిందని, అన్నీ విధాలుగా గ్రామాల రూపు రేఖలు మారనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహిస్తాం..

## బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): క్రీడాకారులను ప్రోత్సహిస్తామని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి అన్నారు. కుల్కచర్ల మండలంలోని రాంపూర్ గ్రామంలో మంగళవారం యువతకు వాలీబాల్ కోర్టుకు లైట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులు క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో ఆడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గాదె మహిపాల్ ముదిరాజ్, జిల్లా నాయకులు కేశవులు, గ్రామ క్రీడాకారులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల సన్నాహక కార్యక్రమానికి హాజరైన పెద్దేముల్ మండల వాసులు



పెద్దేముల్, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 20): పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సభ మొయినాబాద్ లో నిర్వహించారు ఈ సభకు పెద్దేముల్ మండల నాయకులు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతుంది అని, భారీ మెజార్టీ దిశగా పార్టీ ప్రచార కార్యక్రమాలు ఉంటాయి అని, ఎన్ని శేక్తులు కుట్రలు చేసిన కాంగ్రెస్ విజయం ఖాయం అని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి గాజిపూర్ నారాయణ్ రెడ్డి, డి. వై. నర్సిములు, అంజిల్ రెడ్డి,ఎల్లారెడ్డి, కుమార్, నాయ్యుమ్,కుమ్మరి విట్టల్, ఎర్ర రవి, సాయిలు, ఆనంద చారి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు మున్సిపల్ అధికారుల అభయహస్తం

**- అడ్డు అదుపు లేకుండా అక్రమ కట్టడాలు - మార్టిగేజ్ లేకుండా భారీ నిర్మాణాలకు అనుమతులు**





మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): మనికొండ మున్సిపల్‌లోని రోజు రోజుకి అక్రమ నిర్మాణాలు విస్తరి స్తున్నా కూడా చూసి చూడనట్లు వ్యవ హరిస్తున్నారు అధికా రులు. నియమ నిబంధనలు పాటించని బిల్డర్స్ వత్తాసు పలుకుతూ వారికి వెన్నుదండుగా ఉంటూ, నోటీసులు ఇస్తూ కోర్టు నుండి స్టే తీసుకొని రావాలి అని సలహ ఇస్తున్నారు. అధికారుల తీరుకు బిల్డర్స్ ఫిదా అవుతున్నారు. మున్సిపల్ అధికారులు కొందరు బిల్డర్స్‌కి వెన్నుముఖ ఉంటూ ప్రభుత్వానికి బారి ఆదాయ గండి కొడుతున్నారు. మున్సిపల్‌లోని కొందరు అధికారులు హల్కాపురి కాలనీ, అల్కాపురి టౌన్‌షిప్, పుప్పాలగూడ, పంచవతి కాలనీ, పటేల్ ఎన్‌క్లేవ్, రాఘవేంద్రనగర్, మారుతి స్కైల వద్ద భారీ మొత్తంలో నిర్మాణాలు జరుగుతున్నా అడ్డుకోలేకపోతున్నారు. అధికారులు మార్టిగేజ్ లేకుండా వందల బిల్డింగ్‌లకు పర్మిషన్లు ఇచ్చిన గత టిపిఓ. అదే కోనసాగింపు దొంగ ఎల్ ఆర్ ఎస్‌లతో వెంకటేశ్వర కాలనీలో నిర్మాణాలు చేస్తున్నా అడ్డుకోలే ని నిస్సహాస్థితిలో ఉన్న కొత్త టిపిఓ సంతోష్ సింగ్ ఆనవాళ్ల నిద్ర మత్తులో ఉన్నట్లుగా గమనించిన బిల్డర్స్ అడ్డగోలుగా నిర్మాణాలు చేస్తూ మూడు పూలు ఆరు కాయలుగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. నిర్మాణాలు కల్యం వేసేవారు లేకపోవడంతో కొందరు బిల్డర్స్ జోరుగా కొనసాగిస్తున్న నియంత్రించాలన్న ఆలోచనలు చేయని టౌన్ ప్లానింగ్, మున్సిపల్ అధికారులు మౌనం ఉండడంతో రెండు, మూడు ఫ్లోర్లు పర్మిషన్ తీసుకొని ఆరు, ఏడు ఫ్లోర్లు నిర్మాణాలు చేస్తున్నారు. బిల్డర్స్ అల్కాపురి ఎక్స్‌రోడ్‌లో నిర్మాణం నిదర్శనం. బిల్డర్స్ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేసి అమ్ముకొని వెల్లిన తరువాత ప్రజలు తీవ్ర ఇబ్బందుల పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులపై దృష్టి సారించి కట్టడి చేసేందుకు కృషి చేయాలని నిర్మాణాల సమయంలో నాణ్యత పాటించకుండా పనులు చేస్తున్నవారికి గుర్తించి చర్యలు తీసుకొవాలని అన్నారు.





# విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 20): రాష్ట్ర బీజేపీ విజయ సంకల్ప రథ యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మన్నాన్‌పల్లి చౌరస్తాలో బీజేపీ మండల శాఖ ఈధ్వర్యంలో బిజెపి మండల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.... బిజెపితెలంగాణ రాష్ట్ర పార్టీ విజయ సంకల్పయాత్ర రాజరాజేశ్వర క్లస్టర్ తాండూరు నుంచి ప్రారంభమైనదని, ఈ బస్సు యాత్ర మన మహేశ్వరం మండలం చిన్న తూప్రాకు గ్రామనికి చేరుకొని అక్కడి నుంచి అమీర్‌పేట్ ,మన్నాన్‌పల్లి చౌరస్తా ,మహేశ్వరంవరకు చేరుకుంటుదనిఅన్నారు. మండల కేంద్రంలో లో 5000 మందితో బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని, ఈ బహిరంగ సభ తర్వాత తుక్కుగూడ వరకు మన మండల కార్యకర్తలు కదలిరావాలని బస్సు యాత్ర వెనక అధిక సంఖ్యలో కార్లు, బైకులు వెళ్ళాలని తెలిపారు. ఈ బహిరంగ సభకు మండలంలో బిజెపి కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్లపార్లమెంటు స్థానం బిజెపి తప్పక గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అందుకు బిజెపి ప్రతి కార్యకర్త సమయం ఇచ్చి కృషి చేయాలని, ఈ విజయ సంకల్ప బస్సు యాత్రను విజయవంతం చేయడానికి బిజెపి జాతీయ రాష్ట్ర జిల్లా మండల నాయకులందరూ శక్తి కేంద్రాల ఇన్చార్జిలు గ్రామ బూత్ అధ్యక్షులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు సీనియర్ నాయకులందరూ కృషి చేయవలసి కోరారు.ఈ కార్యక్రమంలో పాపయ్య గౌడ్ , రాష్ట్ర బిజేపీ కార్యవర్గ సభ్యులు జంగయ్య యాదవ్, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, చేవేళ్ల పార్లమెంట్ సహ కన్వీనర్ కాసుల అనంతయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి ఆయిళ్ల యాదయ్య గౌడ్,రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు టి యాదీష్ కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ,మహేశ్వరం ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్, ఆదిలక్ష్మి, వి శ్రవణ్, శ్రీనివాస్‌యాదవ్, గొల్లూరి శ్రీశైలం, మాజీ సర్పంచులు ఎంపీటీసీ రామ్ రెడ్డి, రఘుపతి గౌడ్ శక్తి కేంద్రాల ఇన్చార్జిలో గ్రామ భూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూర్ మండలంలో నేడు ఎమ్మెల్యే వీర్లపల్లి పర్యటన

**- రూ. కోటి ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ, శంఖుస్థాపన - కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలంతా తరలివచ్చి విజయవంతం చేయాలి : కొత్తూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగల్ల హరినాథ్‌రెడ్డి**

కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): కొత్తూర్ మండలంలో బుధవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పర్యటించనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగల్ల హరినాథ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలో మహత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం నిధులు ఒక కోటి రూపాయలతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు ఎమ్యెల్యే చేతులమీదుగా భూమిపూజ, శంఖుస్థాపన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం హరినాథ్‌రెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కొత్తూరు మండలంలోని గూడూర్ , మల్లాపూర్, తీగాపూర్, సిద్దాపూర్ తదితర గ్రామాలలో చేపట్టే అభివృద్ధి పనుల శంఖుస్థాపన, భూమిపూజ కార్యక్రమాలలో మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలంతా తరలివచ్చి విజయవంతం చేయాలని హరినాథ్‌రెడ్డి కోరారు.



## దేవాలయ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**- దేవాలయ భూముల పరిరక్షణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ అనిత**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): దేవాలయ భూములను ఆక్రమించిన లేదా దేవాలయ భూములలో నిర్మాణాలు చేయాలని ప్రయత్నించిన అట్టి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని దేవాలయ భూముల పరిరక్షణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ అనిత హెచ్చరించారు. మంగళవారం కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయ భూముల అన్యాక్రాంతంపై సర్వే నిర్వహించారు. సర్వేనెంబర్ 125,130 లలో సర్వే నిర్వహించి హద్దులను నిర్ధారించారు. మరో రెండు రోజులలో సర్వేనెంబర్ 120 లో హద్దులు నిర్ధారిస్తామని తెలిపారు. హద్దులు నిర్ణయించిన భూములలో దేవాలయానికి సంబంధించి ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. దేవాలయ భూముల నుండి ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేసుకున్న రోడ్డును తొలగించారు. దేవాలయ భూములలో ఏర్పాటుచేసిన హద్దులను, హెచ్చరిక బోర్డులను తొలగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ తహసీల్దార్లు హరిత, విజయలక్ష్మి, ఈవోలు మోహన్ రావు, స్నేహలత, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మి నర్సింహా రెడ్డి, దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆంజనేయులు , గ్రామస్థులు గూడూరు శాయిరెడ్డి, మల్లేష్ గౌడ్, భీక్యా నాయక్ పాల్గొన్నారు.

## ఆస్తి పన్నులను మార్చి చివరి కల్లా 100 శాతం వసూలు చేయాలి

**మీర్పేట్ మునిసిపల్ కమిషనర్ చంద్రశేఖర్**



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 20); మార్చి చివరి నాటికి మీర్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆస్తి పన్నులు 100 శాతం వసూలు చేయాలని మునిసిపల్ కమిషనర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళ వారం రెవిన్యూ విభాగం రెవెన్యూ అధికారులు బిల్ కలెక్టర్ లతో, శానిటేషన్ అధికారులతో సమావేశం నిర్వహించి సమావేశంలో దిశా నిర్దేశం చేశారు. అనంతరం కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ...మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎలాంటి పారిశుద్ధ్య సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా వీధులు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు పౌరులు కార్పొరేషన్ కు సహకరించాలని అదేవిధంగా వ్యాపారులు ట్రేడ్ లైసెన్సులు తప్పకుండా పొందాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా సిరిపురం యాదయ్య వర్ధంతి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 20): తెలంగాణ రాష్ట్ర సాధన కై అమరుడైన మండలంలోని నాగారం గ్రామనికి చెందిన సిరిపురం యాదయ్య 14వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన సమాధి దగ్గర వారి కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులతో కలిసి మహేశ్వరం ఎంపీపీ సునితాఆంధ్యనాయక్ నివాళ్ళుర్పించారు..ఈ కార్య క్రమంలో పిఏసిఎస్ పాండు యాదవ్ ,మాజీ సర్పంచ్ లావణ్య లింగం ,శివ నాయకులు ,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా అద్దాని సత్యనారాయణ

**▸▸ అవార్డులే తప్ప రిమార్కులు లేని అధికారిగా పేరు ▸▸ రంగారెడ్డి జిల్లా ఉత్తమ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ చేతుల మీదుగా అవార్డు ▸▸ రాజా బహదూర్ వెంకట రామరెడ్డి అవార్డును అందుకున్న సత్యనారాయణ ▸▸ మెరిటోరియల్ సర్వీసులో 13 అవార్డులు ▸▸ ఉత్తమ సర్వీసులలో 8 అవార్డులు ▸▸ ఐదు నగదు రివార్డులు అందుకున్న ఇన్స్పెక్టర్**

మేడ్చల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): చిన్నప్పటినుంచి ప్రజలకు తన వంతు సేవ చేయాలని, చేసిన ఆ సేవ జీవితాంతం ప్రజలకు గుర్తుండేలా ఉండాలన్న సంకల్పంతో 2005లో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో కానిస్టేబుల్ గా, 2006లో సీఆర్పీఎఫ్ లో ఎస్ఐగా, తెలంగాణ పోలీస్ శాఖలో సివిల్ ఎస్ఐగా ఉద్యోగాలు రావడంతో సివిల్ పోలీస్ ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరుండి పరిష్కరించవచ్చనే సదుద్దేశంతో 2007 సంవత్సరంలో ఎస్సైగా శిక్షణ పూర్తి చేసుకొని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అల్వాల్ పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకు అవార్డులే తప్ప రిమార్కులు లేని అధికారిగా గుర్తింపు సాధించారు ప్రస్తుత మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ.

కుటుంబ నేపథ్యం... విద్యాభ్యాసం:

మహబూబ్ నగర్ జిల్లా మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన అద్దని గణేష్, పెంటమ్మ పుణ్య దంపతులకు నలుగురు సంతానం. పెద్ద కుమారుడు యాదయ్య ప్రైవేటు ఉద్యోగి కాగా రెండవ కుమారుడు శ్రీనివాసులు కోస్టల్ డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహిస్తున్నారు. మూడవ కుమారుడు సత్యనారాయణ పోలీస్ శాఖలో మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఆదివారం బాధ్యతలు స్వీకరించగ, చిన్న కుమార్తె నాగమణి గృహిణి కాగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ విద్యాభ్యాసం ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మహబూబ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకోగా ఆదర్శ్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ పూర్తి చేశారు.

అవార్డులే తప్ప రిమార్కులు లేని అధికారి సత్యనారాయణ:

2007 బ్యాచ్‌కు చెందిన అద్దాని సత్యనారాయణ వివిధ పోలీస్ స్టేషన్లో సమర్థవంతమైన అధికారిగా విధులు నిర్వహించారు. మొదట అల్వాల్ ఎస్ఐగా, మాదాపూర్ ఎస్సైగా నిర్వహించగా 2018 జనవరి 1న సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందారు. నాటి నుంచి నేటి వరకు ఆయన చేసిన సేవలలో ఎలాంటి రిమార్కులు లేకపోవడంతో 2022 సంవత్సరంలో రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఇన్స్పెక్టర్ గా జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. దీంతోపాటు 2020 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీలో రాజా బహదూర్ వెంకట రామరెడ్డి అవార్డును రంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న అధికారుల్లో ఉత్తమ అధికారిగా మెడల్ తో పాటు నగదు ప్రోత్సాహకం అందుకున్నారు. వీటితో పాటు తన 17 సంవత్సరాల మెరిటోరియల్ సర్వీసులో 13 అవార్డులు, ఉత్తమ సర్వీసులలో 8 అవార్డులు, ఐదు నగదు రివార్డులు అందుకున్నారు.

**నిరంతరం అందుబాటులో ఉంటా : సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ**




మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న వెంటనే మేడ్చల్ పోలీస్ స్టేషన్లో సంప్రదించండి. నిరంతరం ప్రజలందరికీ అందుబాటులో ఉంటాను. ఏ విషయమైనా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని విలువైన సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతాం. పోలీస్ స్టేషన్ రాలేని వారు 9490617225 అనే నంబర్లో సంప్రదించండి.

# ఘనంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి జన్మదిన వేడుకలు



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాజకీయ నేతలు, ప్రజలు, అభిమాన సంఘాల నడుమ పప్పుల అంజిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజా సేవ కోసం పరితపించే నిస్వార్థ సేవకుడు, నిజమైన ప్రజా నాయకుడు అంజిరెడ్డి రెడ్డి అని డివిజన్ వాసులు అన్నారు. డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, డివిజన్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి పరుస్తూ ముందుకు సాగుతున్న నేత అని కాలనీ సంఘాల నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బుచ్చిబాబు, రాజు, సందీప్, చిన్నరాయుడు, వర్మ, సుధీర్, సాజిద్, సాయిచరణ్, భవాని, శంకర్, బాలాజీ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థుల సామర్థ్యానికి అనుగుణంగా అంతర్గత మార్కులు కేటాయించాలి**

**మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్**



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): పదో తరగతి విద్యార్థుల సామర్థ్యానికి అనుగుణంగానే అంతర్గత మార్కులు కేటాయించాలని ఇష్టానుసారంగా అంతర్గత మార్కులు వేస్తే చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్ అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కరణం వెంకట్రావు మెమోరియల్ హై స్కూల్లో విద్యార్థుల యొక్క అంతర్గత మార్కులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సాయికుమార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మోదీ గుండెల్లో జాతీయవాదం

## ★ సిద్ధాంతం ఉన్న పార్టీ బిజెపి పార్టీ

## ★ విజయ సంకల్ప యాత్రలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి



ధారూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): మోదీ గుండెల్లో జాతీయవాదం ఉందని,సిద్ధాంతం ఉన్న పార్టీ బిజెపి పార్టీ అని మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తాండూర్ నుండి వికారాబాద్ వెళ్లే ప్రధాన రహదారిపై విజయ సంకల్ప యాత్రలో భాగంగా ఆయన మాట్లాడారు. ఉజ్వల వంటి పథకాలతో పాటు ఉచిత బియ్యం పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. దీంతో అయోధ్యలో రామ మందిర నిర్మాణం,రాముని విగ్రహ ప్రతిష్టాపన చేసిందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిన బీజేపీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడంతో పాటు మోడీ మూడో సారి ప్రధాని కావాలనే ఉద్దేశంతో విజయ సంకల్ప యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. మోడీ సర్కారుకు అందరు. అండగా నిలవాలని, కాంగ్రెస్ పార్టీని దూరం పెట్టాలన్నారు. ఉత్సాహంగా బస్సు యాత్రఅనంతరం చేవేళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో నాలుగు రోజుల పాటు కొనసాగే రాజ రాజేశ్వరి బస్సు యాత్రలో కేంద్ర మంత్రి బీఎల్ వర్మ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్,కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణారెడ్డి,ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి తాండూరు పట్టణం నుండి ధారూర్ మీదుగా వికారాబాద్ కు బస్సు యాత్ర ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళ నాయకురాలు రాణి రుద్రమ,జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి,సీనియర్ నాయకుడు పాండు గౌడ్,యు.రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు బాలి శివకుమార్, నాయకులు నరోత్తం రెడ్డి, మండల అధ్యక్షుడు రవీందర్ గౌడ్, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని సన్మానించిన సుద్ద వ్యాపారుల సంఘం



పెద్దెముల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): అసంబ్లీలో సుద్ద వ్యాపారుల సమస్యలపై మాట్లాడినందుకు గాను సుద్ద వ్యాపారుల సంఘం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ని శాలువా లు పూల మాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎమ్మెల్యే మా సమస్యల పట్ల అసంబ్లీ లో మాట్లాడినందుకు కృతజ్ఞతలు తెలిపాము అని, అంతే కాకుకుండా సుద్ద వ్యాపారులు గత ఐదు సంవత్సరాలుగా లీజులు లేకా, మరియు గత ప్రభుత్వం లో ఒక ఎకరా లీజు పొందాలంటే సుమారు పది లక్షల వరకు ఖర్చు అయితుండేది అని, అంతే కాకుండా రాయల్టీ ల ధర కూడా విపరీతంగా పెంచారు అని, కావున ఎమ్మెల్యే కు ఒక మెమోరాండం ఇచ్చామని, హైదరాబాద్ లో మైన్స్ డైరెక్టర్ సుశీల్ కుమార్ కూడా ఇదే తరహా మెమోరాండం ఇచ్చాము అని, మైన్స్ సెక్రెటరీ ఉప్పర రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో సుద్ద వ్యాపారుల సంఘం అధ్యక్షుడు అసిఫ్, సెక్రెటరీ ఉప్పర రవీందర్, పి. లక్ష్మా రెడ్డి, కొమ్ము గోపాల్ రెడ్డి, బిచ్చన్న, మహిపాల్ రెడ్డి, రామ్ రెడ్డి, సాధానంద్ రెడ్డి, అశోక్ వర్ధన్ రెడ్డి, జహీర్ భాబా, లీడర్ సర్దార్, మోహమద్ హాజర్, సయ్యద్ యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్నల్ మార్కులను పరిశీలించిన ఉపాధ్యాయులు



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): దోమ మండలపరిధిలో ని దాదాపూర్, గుముడాల్, దిర్శంపల్లి, బడేంపల్లి, ఉన్నత పాఠశాలలో కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్, ఉపాధ్యాయుల బృందం కలిసి 10వ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కులను (ఇంటర్నల్ మార్కులు) పరిశీలించారు. వార్షిక పరీక్షల ముందే ఎఫ్ 1, ఎఫ్ 2, లో సాధించిన మార్కుల అన్ని రికార్డుల ఆధారంగా అంతర్గత మార్కులు పరిశీలించారు అదేవిదంగా లాల్య నాయక్ ఉపాధ్యాయులందరికి పలు సూచనలు చేశారు. 10వ తరగతిలో 100% ఫలితాలు సాధన కోసం ప్రయత్నం చెయ్యాలిఅన్ని ,ఎప్పటికప్పుడు అంతర్గత పరీక్షలు నిర్వహిస్తూ ఫలితల పై దృష్టి పెట్టాలి , పాఠ్యంశాలతో పాటు పునార్చరణ చేస్తూ ఉండాలి, విద్యార్థుల సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పరిశీలించి వారికి తగు సూచనలు ఇవ్వాలన్నాడు. ఈ కార్యక్రమంలో దాదాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఇంటర్నల్ మర్క్స్ తనిఖీ బృందం పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ప్రతి కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలని ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సూచించారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెల్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించినట్లు వారు తెలిపారు. మంత్రితో పాటు పరిగి, తాండూరు ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి కలిసినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి,కందుకూరు మండల్ మాజీ అధ్యక్షులు సబావత్ కృష్ణ నాయక్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ రెడ్డి,మండల కో –ఆర్డినేటర్ యండి. అఫ్జల్ బేగ్, సీనియర్ నాయకులు ఢిల్లీ శ్రీధర్, బూత్ అధ్యక్షులు బుక్క పాండు రంగా రెడ్డి, వత్తుల నారాయణ, బుక్క మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అరుణ హాస్పిటల్‌ను ప్రారంభించిన తెలంగాణ శాసనసభా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



ధారూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20)ః మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అరుణ ఆసుపత్రిని మంగళవారం తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల కేంద్రంలో ఎంబిబిఎస్ డాక్టర్ ఉండి 24 గంటల వైద్య సదుపాయాలు అరుణ ఆసుపత్రి ద్వారా సేవలందించడం చాలా సంతోషకరమన్నారు. గతంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆరోగ్య సమస్యలు వస్తే వికారాబాద్, తాండూర్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లి చికిత్స చేయించుకునే వారని పేర్కొన్నారు. ప్రస్తుతం అరుణ ఆస్పత్రిని ఏర్పాటు చేయడం వల్ల స్థానికంగానే మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో ఏర్పాటు చేసిన ఆసుపత్రి నిర్వాహకులు మధుకర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పట్లోళ్ల రాములు,నాయకులు బుజ్జయ్య గౌడ్,లింగంపల్లి రాజేశ్వర్, అశోక్ ముదిరాజ్, ల్యాబ్ టెక్నీషియన్ దివాకర్ రెడ్డి, డాక్టర్ పుష్ప, డాక్టర్ శ్రీనివాస్ లు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ ముఖద్వారాన్ని ప్రారంభించిన తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

- ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు కృషి
- కోటిపల్లి ప్రాజెక్టు అభివృద్ధికి 140 కోట్ల నిధులు మంజూరు
- మండల కేంద్రంలో అంతర్గత మురుగు కాలువలకు నిధుల మంజూరు





ధారూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20)ః మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా వీరభద్రేశ్వర స్వామి దేవాలయం ముఖ ద్వారాన్ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు పక్కనే ఏర్పాటుచేసిన బసవేశ్వర విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇదే కాకుండా కోటిపల్లి ప్రాజెక్టు అభివృద్ధికి 140 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి కల్పిస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో అంతర్గత మురుగు కాలువలను ఏర్పాటు చేసేందుకు విడుదలవారీగా నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. నాగసముందర్ బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. దోర్నాల వంతెన అసంపూర్తిగా ఉండటంతో వెంటనే పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. దీంతో ఆయకట్టు పెరిగి రైతులకు వరి తదితర పంటలు సాగు చేసుకునేందుకు తోడ్పడుతుందని వారు తెలిపారు. మార్కెట్ యార్డుకు కీర్తిశేషులు పటేల్ సంగమేశ్వర్ రావు మొట్టమొదటి మార్కెట్ కమిటీ చైర్మన్ కావడమే కాకుండా మార్కెట్ అభివృద్ధికి మార్కెట్ తీసుకురావడం కోసం ఆయన కృషికి ఫలితంగా ఆయన పేరు పెట్టాలని గ్రామస్తులు కోరడంతో ఆయన పేరును మార్కెట్కు నామకరణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై బసవేశ్వర విగ్రహాన్ని ఏర్పాటు చేసి గౌరవించిన ఘనత మన మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు గారికి దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్,మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్,బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ భాస్కర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పట్లోళ్ల రాములు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి,రాజు గుప్తా,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ చంద్రమౌళి, శివానందం, సంపూర్ణ ఆనంద్,చెక్క వీరన్న,అమార్ పటేల్,కమాన్ దాత చిన్నారపు అనంతయ్య,మత పీఠాధిపతులు శ్రీ శ్రీ గురులింగ చిన్న వీరశివాచార స్వామి, చిన్న బస ప్రభు స్వామి,వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మలిదశ ఉద్యమ కెరటం సిరిపురం యాదయ్య :ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 20): తెలంగాణ మలిదశ ఉద్యమ కెరటం సిరిపురం యాదయ్య అని మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం మహేశ్వరం గేట్ దగ్గర సిరిపురం యాదయ్య 14వ వర్ధంతి సందర్భంగా సిరిపురం యాదయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... మలిదశ ఉద్యమంలో ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ కోసం పోరాడిన ఎంతోమంది ఉద్యమకారుల ఫలితంగానే తెలంగాణ ఏర్పాడినదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లేష్ యాదవ్ కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్,హన్మగళ్ల చంద్రయ్య, మునగాపాటి నవీన్ , జె లక్ష్మయ్య యాదవ్, ఆనందం, సప్పిడి రాజు , రెడ్డిగళ్ల సుమన్, నాయకులు కార్యకర్తలు లు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు

## పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్







కేశంపేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): అండ పిల్లలకు కళ్యాణానికి భరోసాగా కళ్యాణ లక్ష్మి కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. కేశంపేట్ మండల పరిధి పలు గ్రామాల మహిళా మణులకు కళ్యాణ లక్ష్మి ద్వారా నేడు 91 మందికి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ పార్టీ తెలంగాణ ఇచ్చిన పార్టీ తెలంగాణ తెచ్చిన పార్టీ తెలంగాణ ఆడపడుచుల కు అన్నివేళలా సేవలందించడానికి ముందున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ నీ అధికారంలోకి తేవడానికి కృషి చేసిన మహిళా సోదరీమణులకు ఎల్లవేళలా తోడుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశంపేట్ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి కేశంపేట్ మండల కమిటీ అధ్యక్షులు గూడ వీరేష్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏలగమోని యాదయ్య బీసీ సెల్ అధ్యక్షుడు పెంటయ్య పల్లె ఆనంద్ సురేష్ రెడ్డి మైనార్టీ సెల్ ఇబ్రహీం యువజన కమిటీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్ రాములు మహిళా కమిటీ అధ్యక్షురాలు అనసూయమ్మ , కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు గిరి యాదవ్ అల్వాల్ సురేష్ రెడ్డి ఎస్టీ సెల్ రూప్ల నాయక్ , కరుణాకర్ రెడ్డి,పర్వతాలు ,మంజుల రాజశేఖర్ మల్లేష్ యాదవ్ గోపాల్ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి ఎమ్మార్వో ఆజం అలీ, లేమామిడి గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రకాష్ గౌడ్, ఆంజనేయులు, కార్యక్రమంలో పాల్గొన్నారు.

★ గ్రామాల లో అభివృాఎద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

★కేశంపేట్ మండల కేంద్రంలోని సంగెం, ఎక్లస్ ఖాన్ పెట్,తులవని గడ్డ,కొత్త పెట్,సంత పూర్, కేశంపెట్ గ్రామాలలో సీసీ రొడ్డులకు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గత ప్రభుత్వం చేసిన నిరంకుశ పాలనలో తెలంగాణ ఆగమైందని తెలంగాణ దొరల పాలనలో మళ్లీ అభివృాఎద్ధికి నోచుకోలేదని గ్రామ గ్రామాన ఉద్యమ నినాదం నాడు ఎలా అయితే చేరిందో కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన రెండు నెలలలో నేడు అభివృాఎద్ధిని గ్రామ గ్రామానికి అందించేలా కృాఎషి చేస్తామని ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ తెలిపారు.సొంత నిధులతో తుల్వాని గడ్డ గ్రామపంచాయతీలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగింది.అలాగే డ్వాక్రా భవన భూమి పూజ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో కేశంపేట్ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి కేశంపేట్ మండల అధ్యక్షులు గూడ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

★తెలంగాణ అమరవీరుడు సిరివురం యాద్యు కు ఘన నివాళులు..
:ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

తెలంగాణ ఉద్యమ కారుడు సిరిపురం యాదయ్య ను మరిచిన తెలంగాణ ఉద్యమ పార్టీ, ఉద్యమపాటి అని గొప్పలు చెప్పుకునే విలువ లేని పార్టీ ఉద్యమకారుల శవాలపై అధికారాన్ని ఏలిన పార్టీ నేడు ఉద్యమకారుల వర్ధంతి కూడా మరచిన పార్టీకి తెలంగాణ ప్రజలు సరైన బుద్ధి చెప్పారు.అని ఎమ్మెల్యే శంకర్ అన్నారు.
తెలంగాణ ఇచ్చిన పార్టీ తెలంగాణ అభివృాఎద్ధి కొరకు పాటుపడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ప్రజలు నమ్మి అధికారాన్ని కట్టబెట్టిన పార్టీకి అన్ని విధాలుగా సహకారాల అందిస్తామని తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ అమరవీరులను ఎల్లవేళలా కాపాడుకుంటామని తెలంగాణ ఉద్యమా అమరవీరులను యాధి మరువమని సిరిపురం యాదయ్య వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ కేశంపేట్ ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.

# అకట్టుకున్న ప్రసన్న కూచిపూడి నృత్య ప్రదర్శన

★ ప్రశంసించిన తెలంగాణ విప్,ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): ఫీర్జాదిగూడ కార్పోరేషన్ భగత్ సింగ్ నగర్ కు చెందిన ఎం.ప్రసన్న కూచిపూడి నృత్యంతో వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.కెజివిబి పాఠశాలలో మంగళవారం సాంస్కృతిక ప్రదర్శలు నిర్వహించారు. కళాకారిణి ప్రసన్న చేసిన నృత్యం అందరిని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర విప్,ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చిన్నారిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యయులు,విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

# ఎంతోమంది ఉద్యమకారుల ఫలితం గానే తెలంగాణ ఆవిర్భవించింది

## మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 20); ఎంతోమంది ఉద్యమకారుల ప్రాణాలు ఫణంగా పెట్టడంతోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం నాడు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మహేశ్వరం నియోజకవర్గం నాగారం గ్రామ వాసి సిరిపురం యాదయ్య 14 వ వర్ధంతి సందర్భంగా కొత్తపేట చౌరస్తా లోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... మలిదశ ఉద్యమంలో ప్రాణాలను ఫణంగాపెట్టి తెలంగాణ కోసం పోరాడిన అమరుడైన సిరిపురం యాదయ్య 14 వ వర్ధంతిని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న వెంకట్ గౌడ్ ను అభినందించారు.ఉద్యమకారులను గుర్తించి సొంత ఇల్లు ఇచ్చి వారిని అన్ని విధాలా ఆదుకునేలాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఉద్యమకారుల సమస్యలపై వారితో మాట్లాడతానని కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముద్ద గాని రామ్మోహన్ గౌడ్, తెలంగాణ మాలల ఐక్యవేదిక వ్యవస్థాపకుడు బే రా బాలకిషన్, వినయ్ కుమార్, ఉపేంద్ర యాదవ్, ధన్రాజు గౌడ్, పలువురు ఉద్యమకారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శంకర్‌కు వినతిపత్రం

## ఇండ్లు కిందకి రోడ్డు పైపైకి పెంచుతున్నారు. మాకు ఇబ్బందిగా ఉంది పాత రోడ్డు మట్టిని తీసివేసి కొత్త రోడ్డు వేయించండి



కేశంపేట్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20):

కేశంపేట్ ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను లేమామీడి గ్రామ ప్రజలు ఎస్ సి, బీసీ ,కాలనీవాసులు పెద్ద ఎత్తున వినతిపత్రం ఇచ్చారు. లే మామిడి బస్ స్టాప్ నుండి ఎస్సీ కాలనీ (నిడుదవెల్లి ,రోడ్డు )చివరి వరకు గత కాలం నుండి రోడ్డు వేస్తున్నందున రోడ్డు ఎత్తు పెరిగి రోడ్డు పక్కన ఇండ్లు గుంతలోకి కావడం వలన ట్రాక్టర్లు బైకులు కింద పడి ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలం ఇండ్లలోకి నీరు వస్తున్నావి మరియు వృాఎద్ధులకు పిల్లలు రోడ్డు ఎక్కలేని పరిస్థితి ఉందని రోడ్డు ఎత్తు పెరగడంతో చాలా ఇబ్బందులు కలుగుతున్నావని రోడ్డును మట్టి తీసివేసి ఇండ్లకు సమాంతరంగా కొత్త రోడ్డు వేయించాలని స్థానిక ఎమ్మెల్యేకు ఆ కాలనీ ప్రజలు గ్రామస్తులు తాజా మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ జగత్ రెడ్డి డిఎస్పి రమేష్ కావలి వెంకటేష్ బి రమేష్ తదితరులు లిఖితపూర్వకంగా వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

# జీపీఎల్ కనెక్షన్ కాంగ్రెస్ పార్టీ సమావేశం

## - పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20) : జీపీఎల్ కనెక్షన్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సమావేశంను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వికారాబాద్ జెడ్పీ చైర్మెన్ సునిత మహేందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు తలారి ప్రేమ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు ఆమున్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రికి పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.

# అవీవా లైఫ్ ఇన్సూరెన్స్ కొత్త పాలసీ

హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాండ్ అవీవా లైఫ్ ఇన్సూరెన్స్ అవివా సిగ్నేచర్ మంత్లీ ఇన్‌కమ్ ప్లాన్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ఎండోమెంట్ ప్లాన్, వ్యక్తులు మరియు కుటుంబాలకు హామీ ఇవ్వబడిన జీవితకాల నెలవారీ ఆదాయం మరియు ఆర్థిక భద్రతను అందించడానికి రూపొందించబడింది. కొత్త ప్లాన్ రెండు రకాల ఎంపికలను అందిస్తుంది.

# పెండింగ్ ఫీజు రియంబర్స్‌మెంట్ బిల్లులు మంజూరు చేయాలని తాసిల్దార్‌కు వినతి



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్ లను మంజూరు చేయాలని స్థానిక తహసిల్దార్ కు ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల తాహసిల్దార్ కార్యాలయంలో ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులు తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మల్లకేటి సాయిచరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి పేద మధ్యతరగతి విద్యార్థులందరికీ న్యాయం చేయాలని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం

పెండింగ్లో ఉన్న 5300 కోట్ల కు పైగా బకాయిలను ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలనీ.కొత్త ప్రభుత్వం ఏర్పడితే భాధలు తీరుతాయి అనుకుంటే విద్యావ్యవస్థ నిర్వీర్యం చేస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలని లేకుంటే రానున్న రోజుల్లో పెద్దఎత్తున ఉద్యమాలు చేయల్సివస్తదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పయ్యాంశెట్టి జగదీశ్, విభాగ్ కన్వీనర్ సాయికిరణ్ ,వీరపట్నం నగర కార్యదర్శి రుద్రప్రాల మహేందర్, మైలారం పవన్, ఆదర్శ్, శివ ,దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



## లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ లయన్ జి. చెన్నకిషన్ రెడ్డి

కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ గంగాపురం చెన్న కిషన్ రెడ్డి సూచించారు. మండలంలోని తిమ్మాపూర్ లో గంగాపురం వెంకటరాజి రెడ్డి స్మారక ఉచిత మెగా వైద్య శిబిరం ప్రాయోజికుడు లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ మాట్లాడుతూ... లయన్స్ క్లబ్ నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్విని చేసుకోవాలన్నారు. ఎంతో శ్రమతో ప్రముఖ వైద్యులను తీసుకొచ్చి నిర్వహించే శిబిరాలు పేదల పాలిట వరమని, అందుచేత ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహించి తోటివారు వినియోగించుకునే విధంగా సహకరించాలని ఆయన పేర్కొన్నారు. తన స్వగ్రామంలో ఇలాంటి ఒక కార్యక్రమం చేయడం ఆనందంగా ఉందని అన్నారు. కందుకూరు క్లబ్ అధ్యక్షుడు నిమ్మ అంజి రెడ్డి మాట్లాడుతూ... లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ బాలాజీ నగర్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ అమంగల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెగా వైద్య శిబిరం లో దాదాపు నాలుగు వందలమందికి ఉచిత వైద్యం అందించి మందులు పంపిణీ చేయడం కింద అన్నారు. 34 మందికి కంటి అద్దాలు ఇవ్వగా , 16 మందిని కేటరాక్ట్ ఆపరేషన్ కోసం కడ్తాల్ కంటి ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ గవర్నర్ డా. జి. మహేంద్ర కుమార్ రెడ్డి, రీజియన్ ఛైర్మన్ సాధు ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వర్లు గుప్త, కోశాధికారి రామన్ బాబు , మాజీ అధ్యక్షులు తాళ్ళ అంజయ్య , బి ఆర్ రామ్ రెడ్డి , చెన్నకిషన్ రెడ్డి , అమరేందర్ రెడ్డి , సింగిల్ విండో ఛైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, జి. లక్ష్మీనరసింహ రెడ్డి , మాజీ సర్పంచులు పున్న బిక్షపతి, గంగాపురం గోపాల్ రెడ్డి, ఎంపీటీసీ ఈశ్వర్ గౌడ్, సురసాని సురేందర్ రెడ్డి , తిరుమలరెడ్డి, ఎస్. సుధాకర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, లచ్చయ్య పాల్గొన్నారు.

# దేవాలయ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

## – దేవాలయ భూముల పరిరక్షణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ అనిత

కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): దేవాలయ భూములను ఆక్రమించిన లేదా దేవాలయ భూములలో నిర్మాణాలు చేయాలని ప్రయత్నించిన అట్టి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని దేవాలయ భూముల పరిరక్షణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ అనిత హెచ్చరించారు. మంగళవారం కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయ భూముల అన్యాక్రాంతంపై సర్వే నిర్వహించారు. సర్వేనెంబర్ 125,130 లలో సర్వే నిర్వహించి హద్దులను నిర్ధారించారు. మరో రెండు రోజులలో సర్వేనెంబర్ 120 లో హద్దులు నిర్ధారిస్తామని తెలిపారు. హద్దులు నిర్ణయించిన భూములలో దేవాలయానికి సంబంధించి ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. దేవాలయ భూముల నుండి ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేసుకున్న రోడ్డును తొలగించారు. దేవాలయ భూములలో ఏర్పాటుచేసిన హద్దులను, హెచ్చరిక బోర్డులను తొలగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ తహసీల్దార్లు హరిత, విజయలక్ష్మి, ఈవోలు



మోహన్ రావు, స్నేహలత, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి, దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆంజనేయులు , గ్రామస్థులు గూడూరు శాయిరెడ్డి, మల్లేష్ గౌడ్, భీక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నినాదాలు చేస్తూ... హోరెత్తిన, గిరిజనులను అరెస్టు చేసిన పోలీసులు





బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 20); బంజారా సంఘానికి గత ప్రభుత్వం కేటాయించిన స్థలానికి చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించుకున్న నేపథ్యంలో గత రెండు రోజుల క్రితం ఇదే స్థలంలో స్థానిక శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజు జయంతి వేడుకల్లో పాల్గొని ఆమె పూజలు చేశారు. అయితే మంగళవారం నాడు బాలాపూర్ తాసిల్దార్ ఆధ్వర్యంలో



నిర్మించిన కాంపౌండ్ వాల్ ను అక్రమ నిర్మాణాలు అంటూ తొలగించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గిరిజన సంఘాల నాయకులు దేవాలయ స్థలం దగ్గరికి చేరుకొని బడంగ్పేట్ బాలాపూర్ ప్రధాన రహదారి లెనిన్ నగర్ చౌరస్తాలో బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. తహసిల్దార్ కు కలెక్టర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కలెక్టర్ ఎమ్మార్వో లను డౌన్డౌన్ అంటూ నినాదాలు చేస్తూ రోడ్డుపై హోరెత్తించారు. మీర్పేట్ పోలీస్ స్టేషన్ సి ఐ కాశీ విశ్వనాథ్ తో పాటు ఎస్ ఐ లు పోలీసు బృందం కలిసి గిరిజన నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ 12 వ డివిజన్ కార్పొరేటర్, బిజెపి 29 వ డివిజన్ కార్పొరేటర్ భర్త, బంజారా సంఘం అధ్యక్షులు, బి ఆర్ ఎస్ కో ఆప్షన్ సభ్యులు , కాలనీవాసులు మహిళలు,నాయకులు శ్రీను నాయక్, స్వామి నాయక్, బి ఆర్ ఎస్ కార్పొరేటర్లు రాస్తారోకో మద్దతు తెలిపారు.

# గ్రీన్స్ హోమ్స్ కాలనీలో మంచినీళ్ల పైపులైన్లు పనులు ప్రారంభం

బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 20); బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9 వ డివిజన్ గ్రీన్ హోమ్స్ కాలనీలో రోడ్ నెంబర్ 10 లో నుండి కొత్త కృష్ణ వాటర్ పైపులైన్లు పనులను స్థానిక కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో స్థానిక కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మంచినీళ్ల పైప్ లైన్లు ను బి ఎం సి నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగిరింత నరసింహారెడ్డి చేతుల మీదగా మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు సుభాన్ యాదవ్, శ్రీరామ్ రెడ్డి, బంగారి అశోక్ ,చల్మారెడ్డి కాలనీ జనరల్ సెక్రటరీ సునీల్, జాయింట్ సెక్రటరీ కిష్టయ్య, ట్రెజరర్ అభిషేక్, కాలనీవాసులు మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండాకాలంలో నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి:ఎంపీడీవో సరిత



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లో నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఎంపీడీవో సరిత సూచించారు. మండలంలోని ముచ్చర్ల గ్రామంలో నర్సరీ, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామాలను సందర్శించారు. మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీళ్లు పోస్తూ ఏపుగా పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరుగా చేసే విధంగా సిబ్బందికి సూచించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారిన విద్యార్థుల జీవితాలు మారడం లేదు



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 20) ఃప్రభుత్వాలు మారిన విద్యార్థుల సమస్యలు పరిష్కరించడం లేదని శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్ మండిపడ్డారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నో పోరాటాలు, ఉద్యమాలతో ఏర్పడ్డ తెలంగాణలో విద్యార్థులకు సమస్యలు తప్పడం లేదని, ప్రభుత్వాలు మారిన స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్లు అందని ద్రాక్ష లాగానే ఉండిపోయిందని, ప్రభుత్వాలు మారిన విద్యార్థుల జీవితాలు మాత్రం మారడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ మేల్కొని పెండింగ్ ఉన్నటువంటి 5300కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో నగర కార్యదర్శి మహిపాల్, హరికృష్ణ, శివ, తరుణ్, విజయ్, శివ, ప్రదీప్,శ్రీనాథ్, పావని, శ్రావ్య, కళ్యాణి, కీర్తి, కావ్య, శిరీష, విద్యార్థి నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రాచీన వారసత్వ సంపదను భావి తరాలకు అందిద్దాం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి20): ప్రాచీన వారసత్వ సంపదను భావి తరాలకు అందిద్దామని మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు.మంగళవారం మహేశ్వరంమండల కేంద్రంలో సుమారు 90 లక్షల రూపాయలతో చేపడుతున్న అతిపురాతనమైన మెట్లభావి (కోనేరు) పునరుద్ధరణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ..పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మహేశ్వరం నియోజకవర్గములో పురాతన,ప్రాచీన కట్టడాలు కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.